రాగింగ్, డ్రగ్స్ నియంత్రణకు
టోల్‌ఫ్రీ నంబర్
విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ) : విద్యాసంస్థల్లో రాగింగ్, డ్రగ్స్‌ను నివారించేందుకు పది రోజుల్లోపు టోల్‌ఫ్రీ నంబర్‌ను అందుబాటులో తెస్తామని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం శనివారం ప్రకటించారు. ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో శనివారం మాసాబ్‌ట్యాంక్‌లోని జేఎన్‌ఏఎఫ్‌ఏయూ ఆడిటోరియంలో డ్రగ్, రాగింగ్ నియంత్రణపై జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యాంటి నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య మాట్లాడుతూ డ్రగ్స్‌పై 871267111 1 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డీజీపీ డాక్టర్ జితేందర్,ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ వెంకటరమణ, ప్రొఫెసర్ ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాంవెంకటేశ్ పాల్గొన్నారు.

నేనూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థినే

విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యం ఏర్పాటుచేసుకొని.. ఆ దిశగా ముందుకుసాగాలని డీజీపీ జితేందర్ సూచించారు. తానూ ప్రభుత్వ పాఠశాలలోనే చదివి డీజీపీ స్థాయికి ఎదిగినట్టు తెలిపారు. గురుకులాల్లో ప్రవేశం పొందిన 68మంది నిరుపేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులను శనివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో అక్షయ విద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో డీజీపీ జితేందర్ సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రాథమిక నుంచి ఉన్నత విద్య వరకు విద్యార్థి దశ ఎంతో అమూల్యమైందని, ఈ సమయంలో చెడుఅలవాట్లకు దూరంగా ఉంటూ లక్ష్యం దిశగా ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో అక్షయ విద్య స్థాపకుడు వరప్రసాద్, సలహాదారు, ఐజీ ఎం రమేశ్, ఇండియా సీఎస్ఆర్ హెడ్ మిచెల్లే డొమినికా, ఫౌండేషన్ స్థాపక ట్రస్టీ జనార్దన్, అకడమిక్ అడ్వైజర్ అరుంధతి, హైకోర్టు న్యాయవాది శ్రీనివాస్‌చౌహాన్ పాల్గొన్నారు.

సంగారెడ్డిలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న రైతులు, రైతు సంఘాల నాయకులు

ట్రిపుల్ ఆర్‌కు మా భూములియ్యం
అలైన్‌మెంట్ మార్చాల్సిందే..
తేల్చి చెప్పిన గిర్మాపూర్, పెద్దాపూర్ రైతులు
సంగారెడ్డిలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా

సంగారెడ్డి, ఆగస్టు17 : ట్రిపుల్ ఆర్‌కు భూములు ఇచ్చే ప్రసక్తే లేదని రైతులు తేల్చి చెప్పారు. శనివారం సంగారెడ్డిలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఏర్పాటు చేసిన సమావేశాన్ని కొండాపూర్ మండలం గిర్మాపూర్, సదాశివపేట మండలం పెద్దాపూర్ రైతులు బహిష్కరించి ధర్నా నిర్వహించారు. అంతకు ముందే ఆయా గ్రామాల్లో ట్రిపుల్ ఆర్‌కు భూములు ఇచ్చేది లేదంటూ గ్రామస్థులంతా ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఇప్పటికే ఆయా గ్రామాల మీదుగా జాతీయ రహదారి, పెద్దాపూర్ ఫిల్టర్‌బెడ్, మంజీర పైపులైన్, చెరువులు, కాల్వల నిర్మాణానికి భూములు తీసుకుని తమను కూలీలుగా మార్చారని మండిపడ్డారు. ఇప్పటికే నాందెడ్-అకోలా జాతీయ రహదారి శివ్వంపేట నుంచి కంది ఐఐటీ వరకు వెళ్తున్నదని చెప్పారు. ఈ రోడ్డును చింతల్‌పల్లికి జతచేయడంతో చింతల్‌పల్లి, తాళ్లపల్లి, కల్పగూర్, కులబ్‌గూర్, ఇరిగిపల్లి, గిర్మాపూర్, పెద్దాపూర్‌లో భూసేకరణ మిగిలిపోతుందన్నారు. ప్రభుత్వానికి బడ్జెట్ మిగులుతుందని, ఈ విషయాన్ని గుర్తించి గిర్మాపూర్-పెద్దాపూర్ నుంచి అలైన్‌మెంట్ మార్చాలని వారు కోరారు. వీరికి రైతు సంఘాల నాయకులు జయరాజు, పృథ్వీరాజ్, టీజేఎస్ తుల్జారెడ్డి మద్దతిచ్చారు.



కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి హత్యాచార ఘటనకు నిరసనగా గాంధీ దవాఖానలో నిరసన తెలుపుతున్న వైద్యులు

కదం తొక్కిన వైద్యులు

- కోల్‌కతాలో వైద్యురాలి హత్యాచార ఘటనపై పెల్లుబికిన నిరసనలు
- రాష్ట్రవ్యాప్తంగా వైద్యసేవలు బంద్
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు

హైదరాబాద్, ఆగస్టు17 (నమస్తే తెలంగాణ) : కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా వైద్యులు కదం తొక్కారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) పిలుపు మేరకు ఎక్కడికక్కడ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానల్లో శనివారం ఓపీ సేవలు బంద్ చేశారు. వైద్య విద్యార్థులు, హౌస్‌సర్జన్లు భారీ ర్యాలీలు తీశారు. హైదరాబాద్ ధర్నాచౌక్‌లో ఐఎంఏ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ.. ఘటనకు బాధ్యులైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కోల్‌కతాలోని ఆర్‌జీకర్ మెడికల్ కాలేజీలో డ్యూటీ డాక్టర్‌పై సామూహిక అత్యాచారం, హత్య ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు పెల్లుబుకుతున్నాయి. పార్టీలకతీతంగా ప్రతిఒక్కరూ ఈ ఘటనను ఖండిస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, న్యాయవ్యవస్థ కఠినంగా వ్యవహరించి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. వైద్యుల ధర్నాలకు వివిధ పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు సంఘీభావం ప్రకటించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని పీడీఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల నాగరాజు, కార్యదర్శి కుమార్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ ఘటనపై నిర్లక్ష్యం వహిస్తూ హంతకులను కాపాడే ప్రయత్నం చేస్తున్న పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాజీనామా చేయాలని పేర్కొన్నారు.

గ్రామాస్థాయిలో రెవెన్యూ అధికారి ఉండాలి
రైతు సంఘం రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): భూసంబంధిత వివరాల సేకరణకు, ఉన్నతాధికారులకు సమాచారం చేరవేయడానికి గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారిని నియమించాలని పలువురు వక్తలు కోరారు. గ్రామాలవారీగా రికార్డులు తయారు చేసి, డిజిటలైజ్ తోపాటు మ్యానువల్ కూడా రూపొందించాలని సూచించారు. పహాణీ, కాస్తు కాలం కొనసాగించాలని కోరారు. తెలంగాణ హక్కుల రికార్డు బిల్లు-2024పై తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని వైవీ కృష్ణారావు రైతుభవన్‌లో శనివారం నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడారు. సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వ్యవసాయ రంగ నిపుణులు నరసింహారెడ్డి, హైకోర్టు న్యాయవాదులు వేణుగోపాల్, రాజ్‌రెడ్డి, గోకుల్, రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు, సామాజిక కార్యకర్త సాధిక్, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం, కార్యదర్శి రాజిరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల రక్షణకు
జియో రిఫరెన్సింగ్
రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వంలోని వివిధ శాఖలకు చెందిన భూములు, ఇతర స్థిరాస్తులను జియో రిఫరెన్సింగ్ మ్యాపింగ్ ద్వారా సంరక్షించనున్నట్టు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జీ చిన్నారెడ్డి వెల్లడించారు. ప్రభుత్వ భూముల జోలికి ఎవరూ రాలేని పరిస్థితిని తీసుకొచ్చేందుకే ఈ విధానాన్ని అనుసరించనున్నట్టు తెలిపారు. ఖైరతాబాద్‌లోని తెలంగాణ రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్ (టీజీరాక్) సంస్థ కార్యకలాపాలపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయోగాత్మకంగా ఆర్టీసీ, హోంశాఖ భూముల కోసం జియో రిఫరెన్సింగ్ మ్యాపింగ్ విధానాన్ని అమలు చేస్తున్నట్టు చెప్పారు. టీజీ రాక్ ఏడీజీ మనోహర్, అర్థగణాంక శాఖ డైరెక్టర్ రుఫస్, నరసింహాచారి, శివప్రసాద్ పాల్గొన్నారు.

కులగణన చేయకుంటే సర్కారుపై యుద్ధమే

- సాధనే లక్ష్యంగా ఈ నెల 22 నుంచి ఉద్యమం
- వచ్చేనెల 6న హైదరాబాద్ బిగ్బంధం: జాజుల

మీడియా సమావేశంలో జాజుల

రవీంద్రభారతి,ఆగస్టు17: సమగ్ర కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని, లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ స్పష్టంచేశారు. కులగణన సాధనే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాల్లో ఉద్యమానికి శ్రీకారం చుడుతామని తెలిపారు. హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం బీసీ కులసంఘాల జేఏసీ చైర్మన్ కుందాల గణేశాచారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జాజుల మాట్లాడారు. ఈ నెల 22న అఖిలపక్ష పార్టీల సమావేశం, 26 జిల్లా కలెక్టరేట్ల ముట్టడి, సెప్టెంబర్ 6 లక్షలాది మంది బీసీలతో హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధిస్తామని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీని కాంగ్రెస్ విస్మరించి బీసీ కులగణన ఊసే ఎత్తడం లేదని ధ్వజమెత్తారు. ఏఐసీసీ నేత రాహుల్‌గాంధీ చెప్పిన కులగణన బూటకమని, ఆయన మాటకు ఆ పార్టీలో విలువేలేదని పేర్కొన్నారు. ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని, ప్రాణత్యాగానికి వెనుకాడబోమని జాజుల స్పష్టం చేశారు. బాల్‌రాజ్ గౌడ్, వేముల వెంకటేశ్ పాల్గొన్నారు.

స్వచ్ఛ్ బయోకు ఎలాంటి హామీ ఇవ్వలేదు
మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 17(నమస్తే తెలంగాణ): అమెరికా పర్యటనలో భాగంగా స్వచ్ఛ్ బయో సంస్థకు ప్రయోజనం కల్పించే ఎలాంటి హామీని తాము ఇవ్వలేదని పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. తాము సంతకం చేసింది జెనరిక్ ఎంవోయూ మాత్రమేనని చెప్పారు. శనివారం సచివాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తమ విదేశీ పర్యటన వివరాలను మంత్రి వెల్లడించారు. స్వచ్ఛ్ బయో సంస్థ ఇటీవల ఏర్పడి ఉండవచ్చు కానీ అది సుగనిత్ రెన్యూవబుల్స్‌తో అధికారిక భాగస్వామ్యంలోకి ప్రవేశించిందని తెలిపారు. 9 రోజుల తమ పర్యటన విజయవంతమైందని, 25కంపెనీలతో రూ. 36వేల కోట్ల పెట్టుబడి ఒప్పందాలు జరిగాయని చెప్పారు.

ఐపీవో పేరుతో 5 కోట్లు లూటీ
సైబర్ పోలీసులకు బాధితుడి ఫిర్యాదు • ఇద్దరు నిందితుల అరెస్ట్

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): బంగారం కంపెనీ ఐపీఓకి వచ్చిందని, పెట్టుబడులు పెడితే భారీగా లాభాలు వస్తాయని ఆశచూపి.. ఓ వ్యక్తి నుంచి రూ.5.40 కోట్లను లూటీ చేసిన ఇద్దరు అన్నదమ్ములను తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (సీఎస్‌బీ) అధికారులు అరెస్టు చేసినట్లు శనివారం సీఎస్‌బీ డైరెక్టర్, డీజీ శిఖాగోయెల్ తెలిపారు. హైదరాబాద్‌లోని చిక్కడపల్లికి చెందిన ఓ వ్యక్తి కేరళలో రూ.8.5 కోట్లకు పైగా అప్పుతో రెండు చారిటబుల్ ట్రస్ట్‌లను నిర్వహిస్తున్నాడు. అతనికి ట్రేడింగ్‌పై అవగాహనతో 8918520578 నంబర్ నుంచి వాట్సాప్‌తో "B6/Stock Visionaries" ఇన్వెస్ట్‌మెంట్ గ్రూపులో జూన్ 8న యాడ్ చేయబడ్డాడు. అప్పటికే ఆ గ్రూప్‌లో కొందరు లాభాలు వస్తున్నాయని మెసేజ్‌లు చేస్తుండటంతో నిజమేనని నమ్మాడు. అనంతరం లిడియా శర్మ అనే మహిళ 'గోల్డ్‌మన్ సాక్స్' అనే ఇండియా కంపెనీ ఐపీవోకు సిద్ధంగా ఉందని, దాంట్లో పెట్టుబడి పెడితే లాభాలు వస్తాయిని మెసేజ్ చేసింది. స్పందించిన ఫిర్యాదుదారుడు.. ఆమెకు మెసేజ్ చేశాడు. ఆమె సూచన మేరకు ఇన్వెస్ట్‌మెంట్ ప్రారంభించి జూలై 10న రూ.30వేలతో ప్రారంభించి జూలై 25 నాటికి రూ.5,40,47,000 పెట్టాడు. వాటిని విత్‌డ్రా చేసుకునే ప్రయత్నంలో సైబర్ మోసగాళ్లు మరింత పెట్టాలని ఆదేశించడంతో.. మోసపోయానని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసులో కీలకంగా వ్యవహరించిన రాంపిల్ల కొండల్‌రావు, చంద్రశేఖర్ ఆజాద్‌ను విజయవాడలో అదుపులోకి తీసుకున్నారు.

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439

వధువు కావలెను
★రెడ్డి : 29 Yrs, 5.8", B.Tech, (IIT), Sr. SWE Engg-60L PA గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★రెడ్డి:31Yrs, 5'9' B.Tech, MS, SWE USA, I-140, 150 KPA, 15 Cr Property, గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599
★రెడ్డి : 28Yrs, 5.10", MBBS, MD, Doctor 3L PM, 30 Cr. Property గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999
★రెడ్డి : 32Yrs, 5.10", B.Tech, MS, Australia Team Leader, 60L PA, 20 Cr. Property గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229
★రెడ్డి : 33Yrs, 6ft", B.Tech (Bitspilani) MS USA, SWE, 400K PA, Green Card, 20Cr Property గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777
★రెడ్డి : 29Yrs, 5'9', CA Charted Accountent, 1.50 LPA గల Well Settled వరునికి తగిన వధువు కావలెను. 9010051444
★రెడ్డి: 32Yrs, 6ft, B.Tech, Sr. Software, Hyderabad, 25 LPA గల వరునికి తగిన వధువు కావలెను. 9030315599
★రెడ్డి : 30Yrs, 6ft, B.Tech MS (USA) & Own Business, Hyd, 100Cr Property గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888
★రెడ్డి : 29Yrs, 5'10", MS, Ph.d, USA, Software 150 KPA, 70 Crores Property గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777
★రెడ్డి: 30Yrs, 5'9', B.Tech Software, Hyderabad, 2L PM గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999

వరుడు కావలెను
★రెడ్డి: 30 Yrs, 5.7", B.Tech, MS, USA, Data Processing Engg-200 K PA, 50 Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888
★రెడ్డి: 27 Yrs, 5.6", MBBS, House Surgeon Hyd, 30 Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
★రెడ్డి: 30 Yrs, 5.7", B.Tech, Software, Hyderabad, 30 LPA గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
★రెడ్డి: 28 Yrs, 5.4", B.Tech, MS, Software USA, 200 KPA, 10Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి: 34 Yrs, 5'5", M.Tech, Data Engg. 22L PA గల వధువుకి తగిన వరుడు కావలెను. 9010051444
★రెడ్డి: 26 Yrs, 5'6", MS-Australia, Engg, 100 KPA గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777
★రెడ్డి: 25 Yrs, 5'4", B.Tech, MS, SWE, 80 KPA, 4 Cr Property గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888
★రెడ్డి: 26 Yrs, 5'4", B.Tech. Automation Engg, 14L PA గల వధువుకి తగిన వరుడు కావలెను. 9701960229
★రెడ్డి (2nd Match): 36 Yrs, 5'4", MS, USA SWE 100K PA - Green Card గల వధువుకి తగిన వరుడు కావలెను. 9248064777
★రెడ్డి (2nd Match): 35Yrs, 5'6", BDS, Research Analyst, 80,000/- PM గల వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599

4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం) ప్రతి అదనపు లైనుకు 125/-
9848077857

వధువు కావలెను
★కుల పట్టింపు లేదు 2వ పెళ్లి ఆర్య వైశ్య Direct 39 సంవత్సరాల వరుడికి తగిన వధువు కావలెను. Contact: 7569735421.

వరుడు కావలెను
★ఆర్య వైశ్య: 21y&23y&25y&26y&28y&30y&32y&34y&35y&36y&38y&39y&40y&42y&43y&45y&46y&48y & 50y &52y&53y&55y&57y&59y/జి. సుప్రజా గుప్తా "మా సేవ"(Since1998): PH/WA:9291503949.

ఆర్టీఐ యాక్ట్ ప్రత్యేకావసరాల పిల్లలకా?

- డీఎస్సీ ప్రాథమిక 'కీ'లో తప్పులు

హైదరాబాద్/జగిత్యాల, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ) : 'రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్' దీనినే తెలుగులో సమాచార హక్కు చట్టం అంటారు. కానీ ఈ యాక్ట్ ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యకు సంబంధించినదట. ఈ చట్టం వారి కోసం కూడా రూపొందించారట. ఇది ఇటీవల నిర్వహించిన డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో ఓ ప్రశ్నకు ఇచ్చిన సమాధానం. డీఎస్సీ రిక్రూట్‌మెంట్ పరీక్షలో ప్రత్యేకావసరాలు గల పిల్లల విద్యకు సంబంధించిన ఏ చట్టం అసంబద్ధం అన్న ప్రశ్ననిచ్చారు. ఆప్షన్లుగా ఆర్టీఐ యాక్ట్, ఆర్సీఐ యాక్ట్, ఆర్టీఈ యాక్ట్, ఆర్‌పీడబ్ల్యూడీ యాక్ట్ అని ఇచ్చారు. వాస్తవానికి ఒక్క ఆర్టీఐ యాక్ట్ తప్ప మిగతా చట్టాలన్నింటిని ప్రత్యేకావసరాలు గల వారి కోసం రూపొందించారు. కానీ విద్యాశాఖ అధికారులు మాత్రం ఆర్‌పీడబ్ల్యూడీ యాక్ట్ సరైన సమాధానమని ఇచ్చారు. ఇది తప్పు అని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. ADHD యొక్క పూర్తి రూపం 'అటెన్షన్ డెఫిసిట్ హైపర్యాక్టివిటీ డిజాస్టర్' కాగా, బదులుగా మాస్టర్ 'కీ'లో మాత్రం 'ఆటో డెఫిసిట్ హైపర్యాక్టివిటీ డిజాస్టర్' సరైన సమాధానంగా ప్రకటించారు. యూడీఎల్ యొక్క ప్రధాన సూత్రం ఏదీ అన్న ప్రశ్నకు ఇచ్చిన ఆన్సర్‌పైనా అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు.

18 వరకు తప్పులు..

డీఎస్సీ ప్రశ్నపత్రాల్లో ఒకే పేపర్‌లో 18 వరకు తప్పులున్నట్టు అభ్యర్థులు చెబుతున్నారు. ప్రధానంగా స్పెషల్ ఎడ్యుకేషన్(స్కూల్ అసిస్టెంట్) పరీక్ష మాస్టర్ 'కీ'లో 160 ప్రశ్నలకు ఇచ్చిన ప్రాథమిక కీలో అత్యధిక తప్పులున్నాయని అభ్యర్థులు చెబుతున్నారు. ప్రశ్నపత్రం రూపకల్పనపైనా అభ్యంతరాలు వ్యక్తంచేస్తున్నారు. జీవో-4 ప్రకారం ఒక్కో విభాగం నుంచి 20 ప్రశ్నలు మాత్రమే ఇవ్వాల్సి ఉండగా, అలా ఇవ్వలేదని, ఒక్క లర్నింగ్ డిసెబిలిటీలో 35 వరకు ప్రశ్నలిచ్చారని ఇది అత్యంత దారుణమని అభ్యర్థులు వాపోతున్నారు.

అంతా గందరగోళం..

తెలుగు గ్రేడ్-1 పరీక్ష ప్రశ్నపత్రంలో 52వ ప్రశ్నగా 'గౌరీశ్వరులు అనే పదాన్ని విడదీయగా' అని ఇచ్చారు. దీనికి 71505321007 క్వశ్చన్ ఐడీ నంబర్‌ను కేటాయించారు. ఆప్షన్‌గా 2వ నంబర్‌ను పేర్కొన్నారు. అయితే కీ పత్రంలోని జవాబులో మాత్రం సరైన సమాధానంగా 4వ నంబర్(గ్రీన్ కలర్)తో గౌరీ+ఈశ్వరులు అని పేర్కొన్నారు. అయితే ఈ ప్రశ్నలో సరైన సమాధానం 2వ నంబర్‌గా నిపుణులు పేర్కొంటున్నారు. 'కీ' లో తెలుగు పండిత పరీక్షకు సంబంధించి 5 ప్రశ్నలకు సమాధానాలు ఇలానే తప్పుగా ఇచ్చారు. కాగా డీఎస్సీ 'కీ' పత్రంపై అభ్యంతరాలు ఉంటే, ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చునని, అవసరమైతే మెయిల్ లేదా ఫోన్ చేయవచ్చునంటూ మెయిల్ అడ్రస్‌లతో పాటు, ఫోన్ నంబర్లను సైతం ఇచ్చింది. ఫిర్యాదు చేసేందుకు యత్నిస్తే.. సరైన సమాధానం రావడం లేదని అభ్యర్థులు వాపోతున్నారు. 'కీ'లో వచ్చిన అంశాలపై ఆన్‌లైన్‌లో అభ్యంతరం వ్యక్తం చేయడానికి వీలు లేని పరిస్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు.

ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్‌సిటీకి రోడ్డు మెట్రో కనెక్టివిటీ

హైదరాబాద్, ఆగస్టు 17 (నమస్తే తెలంగాణ): ఫ్యూచర్ సిటీ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం రేవంత్‌రెడ్డి శనివారం అధికారులతో చర్చించారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫ్యూచర్‌సిటీకి రోడ్ కనెక్టివిటీపై రూట్‌మ్యాప్‌ను అధికారులు సీఎంకు వివరించారు. ఔటర్ రింగ్‌రోడ్ నుంచి రీజినల్ రింగ్ రోడ్ వరకు కనెక్టివిటీ ఉండేలా రోడ్‌మ్యాప్ తయారుచేయాలని ముఖ్యమంత్రి అధికారుల సూచించారు. ఫ్యూచర్ సిటీలో రేడియల్ రోడ్స్ అభివృద్ధికి వీలుగా ప్రణాళికలు సిద్ధంచేయాలని చెప్పారు. కొత్త హైకోర్టు నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్టు మీదుగా ఫ్యూచర్ సిటీకి మెట్రోమార్గం ఉండేలా ప్రణాళికలు రూపొందించాలని కోరారు. రోడ్డు, మెట్రో మార్గాలకు సంబంధించి భూసేకరణ, ఇతర అంశాలపై అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వీలైనంత త్వరగా పూర్తిస్థాయి ప్రణాళికలు, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

తాకట్టుకు ఐఎంజీ భూములు!

మొదటిపేజీ తరువాయి...

మామిడిపల్లి, రావిర్యాలలో 450 ఎకరాల భూమి ప్రభుత్వానికి అందుబాటులోకి వచ్చింది. ఇందులో టీజీఐఐసీ ఆధీనంలో ఉన్న 450 ఎకరాల భూమిని కూడా తాకట్టు పెట్టి అక్షరాలా రూ.20 వేల కోట్లను సమీకరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. బాండ్ల రూపంలో రుణాలు సమీకరించేందుకు రంగం సిద్ధంచేసింది. ఇంత పెద్ద మొత్తంలో రుణాలు తీసుకోవాలంటే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుంచి తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. ఇలా తీసుకునే పక్షంలో ఎఫ్ఆర్‌బీఎం వంటి అంశాలు పరిగణనలోకి వస్తాయి. అందుకే, ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి వెళ్లకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేటు ఇన్వెస్టర్లను, ప్రైవేటు బ్యాంకులను సంప్రదిస్తున్నది. 20-30 ఏండ్ల కాలానికి రుణాలను తీసుకునేందుకు కసరత్తు చేస్తున్నది. ఈ సొమ్ము వస్తే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీల్లో కొన్నింటిని నెరవేర్చవచ్చన్నది ప్రభుత్వ పెద్దల ఆలోచనగా చెప్తున్నారు. అయితే, ఒక సంవత్సరంపాటు మాత్రమే ఆయా హామీలను నెరవేర్చేందుకు ఈ భూములు ఉపయోగపడతాయని, ఆ తరువాత పరిస్థితేమిటన్న ప్రశ్న తలెత్తుతున్నది.

ఆ 400 ఎకరాలను ఏం చేస్తారు?

ఐఎంజీ భారత్ నుంచి స్వాధీనం చేసుకున్న మరో 400 ఎకరాల భూమిని ప్రభుత్వం ఏం చేస్తుందనే అంశం ఆసక్తికరంగా మారింది. గచ్చిబౌలిలో ఉన్న ఈ స్థలాలు అత్యంత విలువైనవి. ఇక్కడ ఎకరం భూమి విలువ కనీసం రూ.70 కోట్ల నుంచి 80 కోట్లు పలుకుతుందని రియల్‌ఎస్టేట్ వర్గాలు చెప్తున్నాయి. వీటిలో ఇంకా కొన్ని ఆక్రమణలు ఉన్నాయి. వీటిని తొలగించే బాధ్యతను ప్రభుత్వం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు అప్పగించింది. వీటిని కూడా వేలం వేస్తే కనీసం రూ.30 వేల కోట్లకుపైగా వస్తుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంటే ఒక్క ఐఎంజీ భూముల ద్వారానే ప్రభుత్వానికి కనీసం రూ.50 వేల కోట్లు సమకూరే అవకాశం ఉన్నది. ప్రస్తుతం రాష్ట్రంలో రియల్‌ఎస్టేట్ పుంజుకోకపోవడంతో ఈ భూములకు సంబంధించిన ఆక్రమణలను పూర్తిగా తొలగించి స్వాధీనం చేసుకున్న తర్వాత వీటిని కూడా అమ్మివేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తెలుస్తున్నది. రానున్న ఏడాదిలోపే హైదరాబాద్‌లోని అత్యంత విలువైన రూ.50 వేల కోట్ల విలువైన భూములను తాకట్టుపెట్టి గానీ, అమ్మిగానీ ప్రభుత్వ ఖజానాను నింపాలని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నట్టు సమాచారం. ఒకవేళ ప్రభుత్వం ఐఎంజీ భూములన్నింటినీ అమ్మి రూ.50 వేల కోట్లను సమీకరించుకుంటే.. ఉమ్మడి రాష్ట్రం మొదలు ప్రత్యేక రాష్ట్రం వరకు ఎన్నడూలేని విధంగా భూముల ద్వారా అత్యధిక సొమ్మును సమీకరించుకున్నట్టవుతుంది.

స్కిల్ వర్సిటీ కోర్సులకు దసరా ముహూర్తం!

హైదరాబాద్, ఆగస్టు 17(నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా ముచ్చర్ల వద్ద నిర్మాణంలో ఉన్న యంగ్